సర్క్యులర్ నెం: 13/SP/AP                                                        ది: 07/04/2022

సాయి సోదర సోదరీమణులకు సాయిరాం

**అఖిల భారత స్థాయి సమితి కన్వీనర్ల సమావేశం**

**ప్రశాంతినిలయంలో జూన్ 24, 2022 నుండి జూన్ 26, 2022 వరకు జరుగును.**

శ్రీ సత్యసాయి సేవాసంస్థల అఖిల భారత అధ్యక్షులు శ్రీ నిమీష్ పాండ్య గారు 29-3-2022 తేదీన పైన తెలిపిన విషయానికి సంబంధించిన సందేశాన్ని క్రింద తెలియజేస్తున్నాను:

"స్వామి వారి దివ్య అనుగ్రహం తో కరోనా మహమ్మారి వలన అనుభవించిన కష్ట పరిస్థితుల నుండి బయటపడి అన్ని రాష్ట్రాలలో సాధనా మరియు సేవా కార్యక్రమములు పూర్తి ఉత్సాహంతో మొదలు పెట్టబడినాయి. స్వామివారి అవతార శతజయంతి ఉత్సవాల వైపు మన యాత్రలో భగవంతుని ముందు వరసలో ఉండే సేవకులు సమితి కన్వీనర్లే. సమితి కన్వీనర్లే శ్రీ సత్యసాయి సేవా సంస్థలకు వెన్నెముక లాంటివారు.

సమితి కన్వీనర్లను ఉత్సాహపరచి మనం అందరం వారికి సహాయంగా వారి వెనుకనే ఉంటామని విశ్వాసం కలిగించే ఉద్దేశ్యంతో మరియు స్వామివారి దివ్య ప్రకంపనాలు పొందే అవకాశం ఉంటుంది కనుక అన్ని సమితుల కన్వీనర్లను ప్రశాంతినిలయంలో సమావేశపరచాలని నిర్ణయించటమైనది. మనమందరం స్వామివారు ప్రసాదించిన మార్గదర్శకాల మీద మరలా దృష్టి పెట్టుటకు మరియు సమితి కన్వీనర్ల విధులు, బాధ్యతలు గురించి విపులంగా తెలుసుకొనుటకు ఈ సత్సంగం స్వామి ప్రసాదించిన చక్కని అవకాశం.

ఈ సాధనాశిబిరం ప్రశాంతినిలయంలో జూన్ 24, 2022 నుండి జూన్ 26, 2022 వరకు జరుగును. సమితి కన్వీనర్లు అందరూ ప్రశాంతినిలయానికి జూన్ 23 సాయంత్రానికి చేరుకోవాలి మరియు జూన్ 26 మధ్యాహ్న భోజనం తరువాత 3గం.లు తర్వాత తిరుగు ప్రయాణం ప్లాన్ చేసుకోవచ్చు.

విషయాలు బాగుగా అర్థం కావటంలో స్థానిక భాషా ప్రాముఖ్యం దృష్టిలో పెట్టుకొని తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, ఒరియా మరియు హిందీ భాషలలో ఆరు సమాంతర సమావేశాలు జరుగును. ప్రారంభోత్సవ మరియు ముగింపు సమావేశాలు సాయికుల్వంత్ హాలు నందు ఇంగ్లీష్ లో జరుగును.

R Lakshmana Rao - State President, SSSSO AP
9440168606 | Sri Sathya Saran, MIG - 8, APHB Colony, Old Srikakulam, Srikakulam - 532 001. | sp.ap@ssssoindia.org rlaxmanarao@rediffmail.com

ఎజెండా వివరాలు త్వరలో తెలియజేయబడును. ప్రశాంతినిలయం సమావేశం జరుగుటకు ముందు ప్రతి రాష్ట్రంలోను ఒక సమితి కన్వీనర్ల సమావేశం జరుపుకోనవలసిందిగా సూచించడమైనది. శ్రీ ఢాకప్ప మరియు శ్రీ రమణి గార్లు దీనికి సంబంధించిన వివరాలు తెలియజేయుదురు.

ముఖ్యగమనిక:

A) సమితి కన్వీనర్లు అందరూ "సాయి కనెక్ట్" యాప్ లో రిజిష్టర్ చేసుకొని నెంబర్ పొంది ఉండవలెను. సాయి కనెక్ట్ నెంబర్ ఉన్నవారు మాత్రమే ఈ సమావేశంలో పాల్గొనుటకు అర్హులు.

B) స్వామివారి శతజయంతి ఉత్సవాలకు కన్వీనర్లే సంస్థకు నిజమైన ఆస్థులు కనుక కన్వీనర్లు లేని సమితిలకు వెంటనే సరిఅయిన వ్యక్తులను కన్వీనర్లుగా నియమించుటకు చర్యలు తీసుకొనవలెను.

స్వామివారి ఆరాధనా ఉత్సవాలకు ముందే ఇది పూర్తి చేయవలసిందిగా మనవి. అన్ని రాష్ట్రాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పురుష మరియు మహిళా జాతీయ సమన్వయ కర్తలు కూడా ఈ సమావేశంలో పాల్గొనవలసిందిగా మనవి.

ఎజెండా వివరాలు త్వరలో తెలియజేయబడునని కన్వీనర్లు గ్రహించగలరు.

ప్రేమతో
స్వామివారి సేవలో మీ
నిమీష్ పాండ్యా
అఖిల భారత అధ్యక్షులు- శ్రీ సత్యసాయి సేవా సంస్థలు"

పై సందేశాన్ని దృష్టిలో పెట్టుకొని సమితి కన్వీనర్లు అందరూ సాయి కనెక్ట్ యాప్ లో రిజిస్టర్ చేసుకోవాలని మరియు కన్వీనర్లు లేని సమితిలకు వెంటనే సరి అయిన వ్యక్తిని కన్వీనర్ గా నియమించేందుకు జిలా అధ్యక్షులు చర్యలు చేపట్టవలసిందిగా మనవి.

నిరంతరం సాయి సేవలో

**( ఆర్. లక్ష్మణరావు)**
రాష్ట్రఅధ్యక్షులు
శ్రీ సత్యసాయి సేవా సంస్థలు,
ఆంధ్రప్రదేశ్.

R Lakshmana Rao - State President, SSSSO AP

9440168606
Sri Sathya Saran, MIG - 8, APHB Colony, Old Srikakulam, Srikakulam - 532 001.
sp.ap@sssoindia.org
rlaxmanarao@rediffmail.com